క్లుప్తంగా

శాలివాహన చక్రవర్తి జయంతి



శాలివాహన చక్రవర్తి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కుమ్మరి సంఘం నాయకులు

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపులో బుధవారం కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో కుమ్మరి శాలివాహన చక్రవర్తి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాలివాహన చక్రవర్తి చిత్రపటానికి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మల్లికంటి వెంకటయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు మల్లికంటి ఈశ్వర్, దాసరాజు జయరాజు, చింతలచెరువు లింగయ్యయాదవ్, మురళీయాదవ్, కోనేటి రమేష్, సకినాల విజయ్‌కుమార్, బంటు హరీష్ తదితరులున్నారు.

బీఎల్ఆర్‌పై రూపొందించిన పాట సీడీ ఆవిష్కరణ



బీఎల్ఆర్‌పై రూపొందించిన పాట సీడీని ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వేములపల్లి: ఉగాది పండుగ సందర్భంగా మండలంలోని ఆమనగల్లు గ్రామంలో గల రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఎంపీపీ పుట్టల సునీతాకృపయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, స్థానిక సర్పంచ్ రూప్సీప్రవీణ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డిపై రూపొందించిన 'జనమెరిగిన జనహృదయుడు మన బీఎల్ఆర్ అన్న' పాట సీడీని ఆవిష్కరించారు. ఈ నెల 26న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆమనగల్లు గ్రామం నుంచి నిర్వహించే హాథ్ సే హాథ్ జోడో యాత్రలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పుట్టల శ్రీను, బీఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన



సూరజ్ అనురూప్‌ను అభినందిస్తున్న ప్రజ్ఞ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు

దేవరకొండ: పట్టణంలోని ప్రజ్ఞ కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందిన చేకూరి సూరజ్ అనురూప్‌వర్మ ప్రతిష్టాత్మకమైన అదానీ ఆలిండియా సైనిక్ స్కూల్‌కు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోచింగ్ సెంటర్ నిర్వాహకురాలు కుకుడాల కవితాశ్రీనివాస్‌తో పాటు కోచింగ్ సెంటర్ బోధనా సిబ్బంది అనురూప్‌వర్మను అభినందించారు. కార్యక్రమంలో గీతామధుసూదన్, ఇడెం ఉమారవి, శేఖర్, వరుణ్, తదితరులున్నారు.

దేశభక్తిని పెంచేందుకు యువత కృషిచేయాలి



మిర్యాలగూడలోని సరస్వతి శిశుమందిర్‌లో మాట్లాడుతున్న శ్రీధర్

మిర్యాలగూడ టౌన్: ప్రజల్లో దేశభక్తిని పెంచేందుకు యువత కృషిచేయాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) నల్లగొండ విభాగ్ కార్యనిర్వాహ మంత్రిప్రగడ శ్రీధర్ అన్నారు. బుధవారం పట్టణంలోని తడకమళ్ల రోడ్డులో గల శ్రీసరస్వతి శిశు మందిర్ స్కూల్‌లో ఆర్ఎస్ఎస్ మిర్యాలగూడ నగర శాఖ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతీయ కాలగణన ప్రకారం ఉగాది రోజు నూతన సంవత్సరం ప్రారంభమవుతుందన్నారు. మిర్యాలగూడ కార్యనిర్వాహ తిప్పన వెంకటేశ్వర్‌రెడ్డి అధ్యతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ ముప్వ రామారావు, ఆర్ఎస్ఎస్ నాయకులు సుధాకర్, ప్రీతంరాజు, చెరుపల్లి కరుణాకర్, రాంకుమార్, బంటు జనార్దన్, గుడూరు శ్రీనివాస్‌రావు, చిలుకూరి శ్యాం, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉగాది వేడుకలు



దేవరకొండ: కోదండ రామాలయంలో పంచాంగ పఠనం చేస్తున్న అర్చకులు



హాలియా: సీతారామచంద్రస్వామి ఆలయంలో పంచాంగం వింటున్న ఎమ్మెల్యే భగత్ తదితరులు



మిర్యాలగూడ: పంచాంగం చదివి వినిస్తున్న పూజారి

దేవరకొండ: తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని బుధవారం దేవరకొండ మండల పరిధిలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయాల్లో సాయంత్రం అర్చకులు పంచాంగ పఠనం చేశారు. భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మిర్యాలగూడలో..

మిర్యాలగూడ: మిర్యాలగూడలో ఉగాది పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని మార్కండేయ స్వామి ఆలయంలో పంచాంగం పఠనం చేశారు. కార్యక్రమంలో పట్టణ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు నామిని సోమయ్య, కన్వీనర్ బావండ్ల పాండు, ప్రధాన కార్యదర్శి జల్లా భిక్షం, కోశాధికారి రామప్రసాద్, చెరుపల్లి చంద్రమౌళి, చిలుకూరి బాలు, వెంకటేశం, గంజి యాదగిరి, చిలుకూరి శ్యాం తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్ వద్ద గల శ్రీకనకదుర్గ ఆలయంలో పంచాంగ పఠనం చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ దంపతులు హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్: పట్టణంలోని సీతారాంపురంలో గల వేణుగోపాలస్వామి ఆలయంలో బ్రహ్మశ్రీ రామానుజాచార్యులు పంచాంగ పఠనం చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు బండారు కుశలయ్య, యాదగిరి, వెంకట దుర్గాప్రసాద్, భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని గణేష్ మార్కెట్‌లో గల విఘ్నేశ్వరస్వామి దేవాలయంలో బ్రహ్మశ్రీ భైరవబట్ల రాంబాబుశర్మ పంచాంగ పఠనం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నాగుబండి విశ్వనాథ, పాలిశెట్టి యాదగిరి, నల్లగొండ వాసుదేవ్ తదితరులున్నారు.

ఉగాది పచ్చడి వితరణ

మిర్యాలగూడ టౌన్: ఉగాది సందర్భంగా బుధవారం హిందూవాహిని ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్ వద్ద పాదచారులు, ప్రజలకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. కార్యక్రమంలో హిందూవాహిని నాయకులు పెద్దబోయిన రామకృష్ణ, పందిరి మహేష్, పందిరి మధు, రావుల నాగరాజు, మాశెట్టి రాజేష్, జగన్ తదితరులున్నారు.

పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో..

పట్టణంలోని రంగ్రీజ్ బజారులో గల మార్కండేయ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో వేద పండితుడు నర్సింహశర్మ పంచాంగం చదివి వినిపించారు. కార్యక్రమంలో సంఘం కన్వీనర్ బావండ్ల పాండు, అధ్యక్షుడు నామిని సోమయ్య, జిల్లా భిక్షం, రామప్రసాద్, పిల్లలమర్రి రమేష్, గంజి యాదగిరి తదితరులున్నారు.

హాలియాలో..

హాలియా: ఉగాది సందర్భంగా నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుటుంబ సమేతంగా పట్టణంలో సీతారామచంద్రస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో పురోహితులు పంచాగ చదివి వినిపించారు. అనంతరం ఎమ్మెల్యే నోముల భగత్ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజారమేష్‌యాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చెరుపల్లి ముత్యాలు, మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, కౌన్సిలర్ ప్రసాద్‌నాయక్, యూత్ అధ్యక్షుడు సైదాచారి తదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లిలో..

మాడుగులపల్లి: మండల వ్యాప్తంగా ఉగాది వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. సాయంత్రం పలు ఆలయాల్లో వేద పండితులు పంచాంగ పఠనం చేశారు.

పెద్దఅడిశర్లపల్లిలో..

పెద్దఅడిశర్లపల్లి (దేవరకొండ): మండలంలో ఉగాది పండుగ సందర్భంగా సాయంత్రం వేళ దేవాలయాల్లో పంచాంగ పఠనం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోర్ల సైదమ్మశ్రీనివాస్‌యాదవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లిలో..

అడవిదేవులపల్లి: మండల కేంద్రంలోని మైసాసురమర్దిని అమ్మవారికి ఉగాది సందర్భంగా వెల్లటూరి రాంమోహన్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయంలో ప్రతి ఏడాది మాదిరిగానే ఉగాది పర్వదినం నుంచి శ్రీరామనవమి వరకు ఆలయంలో వసంత నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

హాలియాలో..

హాలియా: ఉగాది పండుగను అనుముల మండలంతో పాటు హాలియా మున్సిపాలిటీలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వేకువజాము నుంచే భక్తులు దేవాలయాలకు వెళ్లి పూజల్లో పాల్గొన్నారు. హాలియా మున్సిపాలిటీ కేంద్రంలోని సీతారామచంద్రస్వామి, స్వయంభూ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం, సాయిబాబా ఆలయంలో పురోహితులు



మాడుగులపల్లి: ఇసుకబావిగూడెంలోని పంచాంగం శ్రవణంలో పాల్గొన్న గ్రామస్తులు

పంచాగం చదివి వినిపించారు.

త్రిపురారంలో..

త్రిపురారం: మండల వ్యాప్తంగా ఉగాది సందర్భంగా దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజారులు పంచాంగం చదివి వినిపించారు.

అడవిదేవులపల్లిలో..

అడవిదేవులపల్లి: మండలంలోని శివాలయాలు, రామాలయాల్లో వేద పండితులు వెలూటూరి రాంమోహన్, యడవల్లి సత్యనారాయణశర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రావణం చదివి వినిపించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొత్త మర్రెడ్డి, యడవల్లి నాగేశ్వర్‌రావు, గుండా సీతారామయ్య, బత్తిని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరిలో..

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ఉగాది వేడుకలను బుధవారం మండల వ్యాప్తంగా ప్రజలు ఘనంగా నిర్వహించారు. పురోహితులు గ్రామాల్లో పంచాంగం చదివి నిపించారు.

విష్ణుసహస్రనామ పారాయణం

నాగార్జునసాగర్: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సాగర్ జలాశయ తీరంలో గల రమా సహిత సత్యనారాయణస్వామి ఆలయంలో భక్తులు సహస్రనామ పారాయణం చేశారు. అనంతరం బ్రాహ్మణులు పంచాంగ చదివి వినిపించారు.

డిండి మండలంలో..

డిండి: మండల కేంద్రంలోని శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో సాయంత్రం పురోహితులు శ్రీనివాస్‌శర్మ, చెర్కుపల్లిలో అజయ్‌శర్మ పంచాంగ పఠనం చేశారు. ఉగాది వేడుకల్లో ఎంపీపీ సునీతా జనార్దన్‌రావు, ఆర్‌వీఆర్, రాజేష్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, కనకాచారి, మల్‌రెడ్డి విష్ణువర్దన్‌రెడ్డి, సర్పంచ్ మేకల సాయమ్మకాశన్న, ఉప సర్పంచ్ నూకం వెంకటేష్, ఎంపీటీసీలు ఏటీ రాధికాకృష్ణ, బూషిపాక వెంకటయ్య, గిరమోని శ్రీను, బాదమోని శ్రీనివాస్‌గౌడ్,



పెద్దఅడిశర్లపల్లిలో పంచాంగం చదివి వినిపిస్తున్న పండితులు



అడవిదేవులపల్లి: మైసాసురమర్దిని అమ్మవారికి అభిషేకాలు చేస్తున్న అర్చకులు



త్రిపురారంలో పంచాంగం వింటున్న గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు

కేశవులు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిలో..

చింతపల్లి: మండల కేంద్రంతో పాటు మాల్ వెంకటేశ్వరనగర్‌లోని వేంకటేశ్వరస్వామి దేవాలయం, చింతపల్లి శివాలయం, సాయిబాబా మందిరం, నెల్వలపల్లి మల్లిఖార్జునస్వామి దేవాలయం, వెంకటంపేట, కుర్మేడు శివాలయాల్లో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఆయా దేవాలయల్లో భక్తులకు ఉగాది పచ్చడి అందించారు.

పెద్దవూరలో..

పెద్దవూర: ఉగాది పర్వదినాన్ని బుధవారం మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. షడ్రుచులతో ఉగాది పచ్చడిని తయారు చేసుకుని ఆరగించారు. ఆయా గ్రామాలల్లోని దేవాలయాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం బ్రాహ్మణులతో పంచాంగం చెప్పించుకున్నారు. రైతులు వ్యవసాయ పరికరాలను పూజించి పశువులను అలంకరించి వ్యవసాయ పొలాలలో చెట్టు కొట్టడం, అరకదున్ని వ్యవసాయ పనులను ప్రారంభించారు.

కొండమల్లేపల్లిలో..

కొండమల్లేపల్లి: ఉగాది పర్వదినాన్ని బుధవారం మండల వ్యాప్తంగా ప్రజలు భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. దేవాలయాల్లో పంచాంగ శ్రవణం చేయడంతో పాటు భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండమల్లేపల్లిలోని శ్రీ సీతారామచంద్రమౌళీశ్వరస్వామి దేవాలయంలో పలువురు తమ రాశి ఫలాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో పూజారులు, భక్తులు పాల్గొన్నారు.



అడవిదేవులపల్లిలో ముత్యాలమ్మ, అంకాలమ్మ దేవస్థానంలో పంచాంగం వింటున్న గ్రామస్తులు



తిరుమలగిరి: యల్లాపురంలో పంచాంగం చదివి వినిపిస్తున్న పురోహితుడు



నాగార్జునసాగర్: విష్ణుసహస్రనామ పారాయణం చేస్తున్న భక్తులు



చింతపల్లి: పంచాంగ పఠనం చేస్తున్న పండితుడు



డిండి: పంచాంగం చదివి వినిపిస్తున్న పురోహితుడు శ్రీనివాస్‌శర్మ



పెద్దవూరలో పంచాంగ పఠనం చేస్తున్న ఆలయ అర్చకుడు



మిర్యాలగూడ టౌన్: పంచాంగ శ్రవణంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ భార్గవ్ దంపతులు



మిర్యాలగూడ అర్బన్: వేణుగోపాలస్వామి ఆలయంలో పంచాంగ శ్రవణంలో భక్తులు

ఎమ్మెల్యే పరామర్శ



పంతునాయక్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే భగత్

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని రంగుండ్ల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ధరావత్ పంతునాయక్ మంగళవారం గుండెపోటుతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న నాగార్జునసాగర్ ఎమ్మెల్యే భగత్ బుధవారం రంగుండ్ల తండాకు చేరుకని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పంతునాయక్ మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన వెంట జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నాగయ్య, ఎంపీటీసీ హామ్లీ, నాయకులు సర్దార్ నాయక్, బిచ్చు, నాగేండ్ల వెంకట్‌రెడ్డి, శివారెడ్డి, కోటిరెడ్డి, రాంబాబు, శ్రీను, ఇరిగి సైదయ్య తదితరులు ఉన్నారు.

దేవరకొండలో ఉగాది కవి సమ్మేళనం



కవులను సన్మానిస్తున్న దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు

దేవరకొండ: దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కవి సమ్మేళనంలో పలువురు కవులు, రచయితలు పాల్గొని ఉగాది పర్వదిన విశిష్టతను కవితల రూపంలో వివరించారు. అనంతరం స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌వీటీ మాట్లాడుతూ.. కవులు తమ కవితలతో సమాజాన్ని చైతన్యపర్చాలని కోరారు. అనంతరం కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులను శాలువాలు, మొమెంటోలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు తాళ్ల శ్రీధర్‌గౌడ్, కృష్ణ కిషోర్, బత్తుల అమర్, భాస్కర్ రెడ్డి, తాళ్ల సురేష్, క్రాంతి, వాసు, శ్రీను, నల్ల నర్సింహ, వెంకటేశ్వర్లు, కవులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వేములపల్లి: మండలంలోని మొల్కపట్నం గ్రామానికి చెందిన జెర్రిపోతుల మైసమ్మ అనారోగ్యంతో బుధవారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి మైసమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట ఈట శ్రీను, జెర్రిపోతుల యాదగిరి, రెమడాల ప్రవీణ్, రెమడాల నాగేందర్, జెర్రిపోతుల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

పేరెల్లి నగేష్ ఆధ్వర్యంలో భోజనాలు..

మైసమ్మ అంత్యక్రియలకు హాజరైన సుమారు వంద మంది బంధుమిత్రులకు గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పేరెల్లి నగేష్ ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

శాలిగౌరారం: శ్రీరామనవమి సందర్భంగా శాలిగౌరారం ప్రాజెక్టు వద్ద ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను బుధవారం మండలకేంద్రంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు శేషభట్టర్ జగన్మోహనాచార్యుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ నెల 26న ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 4 వరకు కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం, తిరుమలరాయునిగూడెం సర్పంచ్‌లు బట్ట హరిత, గౌర వీరయ్య, ఎంపీటీసీ జోగు సైదమ్మ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి, నాయకులు బట్ట వీరబాబు, చింత ధనుంజయ్య, జమ్ము రమేశ్, కూతాటి సోములు, తాందారు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

కనగల్: ఉగాది సందర్భంగా దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయానికి బుధవారం భక్తులు పోటెత్తారు. శోభకృత్ నామ సంవత్సరంలో తమకు సకల శుభములు కలగాలని అమ్మవారిని భక్తులు మొక్కుకున్నారు. అదేవిధంగా ఆలయం వద్ద అర్చకులు పంచాంగ శ్రవణం చేశారు.

యువ కవికి సన్మానం

కనగల్: మండల కేంద్రానికి చెందిన యువ కవి, రచయిత బచ్చగోని కిరణ్‌ను ఉగాది సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి నల్లగొండలోని క్యాంపు కార్యాలయంలో షీల్డు అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కరీంపాష, జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ జెండా దిమ్మెలను ఏర్పాటు చేయాలి

మిర్యాలగూడ టౌన్: గ్రామగ్రామాన విశ్వకర్మ జెండా దిమ్మెలను ఏర్పాటు చేసేందుకు విశ్వకర్మలు సిద్ధం కావాలని విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నం యాదగిరి, మండల విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం అధ్యక్షులు శిరసనగండ్ల ఈశ్వరాచారి, మిర్యాలగూడ కార్పెంటర్స్ యూనియన్ అధ్యక్షుడు దేవులపల్లి అశోక్‌చారి, అన్నారు. బుధవారం మండలంలోని జప్తివీరప్పగూడెంలో విశ్వకర్మ జెండా దిమ్మె ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించి మాట్లాడారు. ప్రతి గ్రామంలో అన్ని గ్రామాల్లో దిమ్మెలను ఏర్పాటు చేసి సెప్టెంబర్ 17వ తేదీ విశ్వకర్మ జయంతి రోజున జెండాలను ఎగురవేసేందుకు సిద్ధం కావాలన్నారు. అన్ని గ్రామాల్లో సాధ్యమైన మేరకు దిమ్మల ఏర్పాటుకు కృషిచేయాలన్నారు. విశ్వకర్మలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిపోయారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు విశ్వకర్మలకు అందడం లేదన్నారు. విశ్వకర్మల సంక్షేమం కోసం ప్రత్యేక ప్యాకేజీని ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో విశ్వకర్మల భవన నిర్మాణానికి ఎకరం భూమిని



జప్తివీరప్పగూడెంలో జెండా దిమ్మె ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న విశ్వకర్మ నాయకులు

కేటాయించాలని అన్నారు. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘ గ్రామ అధ్యక్షులు బైరవ అంజయ్యచారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్పెంటర్ యూనియన్ కార్యదర్శి వెంకటాచారి, సంఘం మండల కార్యదర్శి బైరోజు రవీంద్రచారి, ఉపాధ్యక్షులు మురళీచారి, కోశాధికారి కన్నెకంటి శ్రీనివాసాచారి, సలివోజు యాదయ్యచారి, నారబత్తుల నరేష్, సతీష్, శ్రీనివాసాచారి, మాజీ ఎంపీపీ షేక్ జిందా, స్థానిక నాయకుడు ప్రసాద్ తదితరులున్నారు.

ముస్లింల సమస్యల పరిష్కారానికి కృషి

● మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ: ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషిచేస్తానని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలో మిర్యాలగూడ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అహ్మద్ చావుష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. షాదీఖానా, ఈద్గా ప్రహరీ నిర్మాణం వంటి సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానన్నారు. మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ మాట్లాడుతూ.. మిర్యాలగూడ హిందూముస్లింల ఐక్యతకు నిదర్శనమన్నారు. ఏ సమస్య వచ్చినా సమన్వయంతో పరిష్కరించుకుందామని పేర్కొన్నారు. సమావేశంలో మసీదు కమిటీల అధ్యక్షులు, కౌన్సిలర్లు, ముఫ్తీలు, మౌలానాలు, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): రంజాన్ మాసాన్ని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని నాగార్జునసాగర్ సర్కిల్ సీఐ నాగారాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ముస్లిం మతపెద్దలతో శాంతి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సామరస్యంగా నెల రోజుల పాటు ఉపవాసాలు, ప్రార్థనలు చేసుకోవాలని సూచించారు. పండుగ సమయంలో ఎవరైనా మతవిశ్వాసాలకు భంగం కలిగించేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ బాబు, కోఆప్షన్ సభ్యుడు షేక్ రహీం, ముస్లీం సోదరులు ఎండీ సుభానీ, రసూల్, చాంద్‌పాషా, మౌలానా, మోహిన్‌పాషా, జావీద్, గౌస్, గాలిసాబ్, ఇబ్రహీం, రహీం, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లిలో..

మాడుగులపల్లి: రంజాన్ ఉపవాసాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం రాత్రి ఎస్ఐ కొగూరి నరేష్‌కుమార్ ముస్లిం మతపెద్దలు, స్థానిక నాయకులు, పీస్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లింలు ప్రశాంత వాతావరణంలో ఉపవాస దీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. ఏవైనా ఇబ్బందులుంటే పోలీసుశాఖ దృష్టికి తీసుకువస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని పేర్కొన్నారు. రంజాన్ ఉపవాస దీక్షలకు పోలీస్ శాఖ తరఫున అన్నివిధాలా సహకారం అందిస్తుందని ఆయన తెలిపారు. శాంతిభద్రతల పరిపర్లక్షణలో భాగంగా పోలీసులకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. సమావేశంలో ముస్లిం మతపెద్దలు, యువకులు, స్థానిక నాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



తిరుమలగిరి: మాట్లాడుతున్న నాగార్జునసాగర్ సీఐ నాగరాజు



మాడుగులపల్లి: ముస్లిం మత పెద్దలతో మాట్లాడుతున్న ఎస్ఐ కొగూరి నరేష్‌కుమార్